నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
సోమవారం | 15 | ఏప్రిల్ | 2024 | పేజీలు : 8



## భద్రకాళి మాతకు లక్ష గులాబి పుష్పాలతో పుష్పార్చన



2 లో




# మౌనం.....

**కాంగ్రెస్‌లో టికెట్ దక్కని వారి వైఖరి**
**పాత, కొత్త నేతల మధ్య కుదరని సయోధ్య**
**పదవులు ఎగురేసుకొని పోతారని అలర్ట్**
**స్థానిక సంస్థ ఎన్నికలలో పోటీదారులు అవుతారని నేతల టెన్షన్**
**నియోజకవర్గాల్లో విచిత్ర పరిస్థితి**

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్: మరి కొద్ది రోజుల్లో లోక్ సభ నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కానుంది. అయితే అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీలో కాంగ్రెస్ టికెట్ దక్కని వారు మౌనం వహిస్తుండగా పాత, కొత్త నేతల మధ్య సయోధ్య కుదరడం లేదనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. అదికాకుండా కొత్తగా వచ్చిన వారు పదువులు ఎగుర వేసుకొని పోతారని నేతలు అలెర్ట్ అవుతుండగా స్థానిక సంస్థల ఎన్నికలలో తామకు పోటీ దారులు అవుతారని నాయకులు టెన్షన్ పడుతున్నారు. దీని ప్రభావం లోక్ సభ మిగతా 2లో..

## అంబేద్కర్ ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



2 లో

## కాంగ్రెస్‌లో భగ్గుమన్న విబేధాలు

**రేవూరి, కొండా వర్గీయుల మధ్య ఘర్షణ తోపులాట, వాగ్వాదం**
**గజ్జి విష్ణును సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించిన నాయిని**
**గజ్జి విష్ణు అరెస్ట్ నిరసిస్తూ రాస్తారోకో**

2 లో



## కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జిల నియామకం

**పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో**
**కాంగ్రెస్ పార్టీ పకడ్బందీ వ్యూహం**
**మండల ఇన్చార్జిలను ప్రకటించిన మంత్రి సీతక్క**



2 లో

## భద్రకాళి మాతకు లక్ష గులాబి పుష్పాలతో పుష్పార్చన



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్: చరిత్ర ప్రసిద్ధిగాంచిన భద్రకాళి దేవస్థానంలో వసంత నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ఆది వారం భద్రకాళి అమ్మ వారికి లక్ష సెంటు గులాబీ పుష్పాలతో పుష్పార్చన పూజలు అంగ రంగ వైభవంగా నిర్వహించారు. వసంత నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నికం , పిమ్మట కల్పోక్త ప్రకారం నవరాత్ర ఉత్సవాంగ జపహోమార్చనాభిషేకములు నిర్వహించారు. అనంతరం అమ్మ వారికి లక్ష సెంటు గలాబీ పుష్పాలతో లక్ష పుష్పార్చన పూజలు అంగ రంగ వైభవంగా నిర్వహించారు. వేలాది మంది భక్తులు అమ్మ వారికి లక్ష పుష్పార్చన జరుగుతున్నంత సేపు అమ్మ వారిని దర్శించి పులకించిపోయారు.

## అంబేద్కర్ ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 14, మేజర్ న్యూస్ : అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. ఆదివారం హనుమకొండ అంబేద్కర్ కూడలి వద్ద భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి సిపి అంబర్ కిషోర్ ఝా పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# మౌనం....

మొదటి పేజీ తరువాయి..

ఎన్నికల్లో పడుతుందనే అభిప్రాయాలు పార్టీ నేతలే వ్యక్తం చేస్తున్నారు. అయితే వరంగల్ లోక్ సభ స్థానానికి ఇప్పటికే ప్రధాన పార్టీ లు అభ్యర్థులను ఖరారు చేశారు. అయితే అధికార పార్టీ అభ్యర్థి గా కడియం కావ్య ను కాంగ్రెస్ అధిష్టానం అధికారంగా ప్రటించింది. దీంతో అధికార కాంగ్రెస్ పార్టీలో టికెట్ ఆశించి భంగ పడ్డ ప్రధాన నేతలు తీవ్ర అసంతృప్తికి లోనైనారు. కాంగ్రెస్ పార్టీకి కడయం ఫ్యామిలీ ఏం చేసిందని కావ్యకు టికెట్ కేటాయించారని ప్రశ్నించారు. పార్టీ ఎమ్మెల్యేల నుండి కడియం కావ్య కు సహకారం లభించే అవకాశం లేదని సీఎం రేవంత్ రెడ్డికి సమాచారం చేరడంతో లోక్ సభ పరిధిలోని నేతలను ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి పిలిపించుకుని మాట్లాడారు. కడియం కావ్యను గెలిపించే బాధ్యత మీదేనని కష్ట పడిన వారి కి పార్టీ గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు. అంతే కాకుండా పార్టీ అభ్యర్థి కడియం కావ్య తన తండ్రి స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తో కలిసి స్వయంగా వెళ్లి కలిసినప్పుడు పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండమే కాకుండావిజయానికి తోడ్పాటునందిస్తానని వారు భరోసాని చ్చారు. ఆ తరువాతవారు పార్టీ పరంగా జరిగే ముఖ్య కార్యక్రమాలకు , ప్రచారానికి మాత్ర ందూరంగా నే ఉంటున్నారనే వ్యాఖ్యలు పార్టీ నాయకులే వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆ నేతల పై చర్చసాగుతుంది. మరి అసంతృప్తి కొనసాగుతుందా..లేనిపక్షంలో వ్యూహాత్మక మౌనమా అని చర్చించుకుంటున్నారు.

### కుదరని సయోధ్య...

కాంగ్రెస్ పార్టీలో పాత, కొత్త నేతల మధ్య సయోధ్య కుదరడం లేదనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. పాత, కొత్త నాయకుల మధ్య కొరవడిన సమన్వయం లోక్ సభ ఎన్నికల ప్రచారంపై తీవ్ర ప్రభావం చూపుతుందనే చర్చ నెలకొంది. పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ముగిసిన వెంటనే గ్రామ పంచాయతీ సర్పంచ్, మండల ప్రజా పరిషత్ , జిల్లా ప్రజా పరిషత్ ఎన్నికల ప్రక్రియ ప్రారంభించి జూన్ అఖరు లో లేదా జూలై ప్రారం భంలో ముగించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాజాగా ప్రక టించారు. దీంతో ఒక్కసారిగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మరింత అలర్ట్ అయ్యాయి. స్థానిక సంస్థల ఎన్నికలను గురి పెట్టుకొని లోక్ సభ ఎన్నికల కోసం పని చేయాలని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. పార్లమెంట్ ఎన్నికల్లో పని తీరునుప్రామాణికంగా తీసుకుని ఎంపిటిసి, జెడ్పిటీసీ , సర్పంచ్ పదవుల పోటీకి అవకాశాలు కల్పిస్తామని చెప్పడంతో కార్యకర్తలు, నాయకులు ఇప్పటి నుంచే కూడికలు , తీసివేతల లెక్కలు వేసుకుంటున్నారు. ఇందు లో భాగంగా నాలుగు నెలల కిందట జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఆయా నాయకలు, కార్యకర్తలు తమ ప్రాంతంల్లో వచ్చిన ఓట్లను బూత్ల వారీగా సరి చూసుకుని ప్లస్లు, మైనస్లు బేరీజు వేసుకుంటున్నారు.ఈ దరిమిలా కష్టకా లంలో వెన్నంటి నిలిచిన తమను కాదని ప్రత్యర్థి పార్టీల నాయ కులను చేర్చుకోవడం వారిని నైరాశ్యంలోకి నెట్టి ఆందోళనలకు గురి చేస్తుంది. మొన్నటి వరకు ప్రత్యర్థులుగా ఢీ అంటే ఢీ అని పోరాడిన తమను జంప్ జిలానీలతో కలిసి నడవాలని అధిష్టానం ఆదేశించడంతో జీర్ణించుకోలేక పోతున్నారు. ఇంత కాలం కాంగ్రెస్ ఓటమికి ప్రయత్నించి ఓడిపోయి పార్టీ మారుతున్న తీరును తప్పు పడుతున్నారు. తమ కు వచ్చే పదవులు మీరు ఎగురేసుకొన పోతారని ఆవేదన చెందుతున్నారు.

సదరు నాయకులు ఏ పార్టీ అధికారంలోకి ఉంటే పార్టీ తీర్థం పుచ్చుకుంటారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జడ్పి టిసి సభ్యులు, మాజీ సర్పంచులు, మండల స్థాయి లో పట్టున్న నాయకులు అధికార పార్టీ లోకి రావడం వల్ల తమకు పోటీ దారులు అవుతారని స్థానిక సంస్థల ఎన్ని కల్లో సైతం తమకు అవకాశం రాదని పార్టీలో ఉన్న వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. దీంతో పాత కొత్త నాయకుల మధ్య కొరవవడిన సమన్వయం లోక్ సభ ఎన్నికల ప్రచారంపై తీవ్ర ప్రభావం చూపుతోందని పార్టీ నేతలు పేర్కొంటున్ననారు.

# కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జిల నియామకం

ములుగు, సూర్యప్రతినిధి ఏప్రిల్ 14 (మేజర్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జిలను రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి సీతక్క ఆదివారం ప్రకటించారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ములుగు నియోజక వర్గంలోని 9 మండలాలకు ఇంఛార్జి ల వివరాలను వెల్లడించారు. ములుగు మండలం మల్లాడి రాంరెడ్డి, బానోత్ రవిచందర్, బొక్క సత్తిరెడ్డి,వేంకటాపుర్ మండలం గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, ముషినపెల్లి కుమార్ గౌడ్, గోవిందరావు పేట మండలం బై రెడ్డి భాగువాన్ రెడ్డి, రేగ కల్యాణి, తాడ్వాయి మండలం కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఏటూరు నాగారం మండలం గుమ్మడి సోమయ్య, ఎండీ ఆయుభ్ ఖాన్, కన్నాయి గూడెం మండలం గుడ్ల దేవేందర్, జగన్మోహన్ రెడ్డి, మంగపేట మండలం ఇర్సవడ్ల వెంకన్న, పూజారి సురేందర్ బాబు, కొత్త గూడ మండలం చల్ల నారాయణ రెడ్డి, లావణ్య వెంకన్న, గంగారాం మండలం సుంకర బోయిన మొగిలిలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని, ఇంఛార్జి లు క్షేత్ర స్థాయిలో గ్రామాల్లో పర్యటించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ నాయకులను సమన్వయ పరుస్తూ పార్టీని బలోపేతం చేయాలని వారికి సూచించారు.

# కాంగ్రెస్‌లో భగ్గుమన్న విబేధాలు



పరకాల, ఏప్రిల్ 14, సూర్య న్యూస్: పరకాల కాంగ్రెస్ లో నెలకొన్న విబేధాలు భగ్గు మన్నాయి. కొండా వర్గాన్ని చిన్న చూపు చూస్తున్నారని పేర్కొంటు జై కొండా ...జైజై కొండా ... టైగర్ కొండా అంటు నినాదాలతో సమావేశంలో హల్చల్ చేశారు. నినాదాలు చేసుకుంటూ వేదిక మీదికి వస్తున్న కొండా అనుచరులను వేదిక మీద ఉన్న నేతలు వారించారు. అవేమి పట్టించుకోకుండా వారు నినాదాలతో హోరెత్తించారు. వారిని రేవూరి వర్గీ యులు ప్రతిఘటించగా అక్కడ తోపులాట , వాగ్వివాదం చోటుచేసుకుంది . పోలీసులు రంగ ప్రవేశం చేసి వారిని అక్కడ నుండి తీసుక వెళ్లడం తో సమావేశం ప్రారంభించారు. ఆదివారం పరకాల పట్టణంలోని లలితా కన్వెన్షన్ హాల్లో పరకాల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ పార్లమెంట్ సన్నాక సమావేశం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. సమావేశానికి ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యానారాయణ రావు, యశస్విని రెడ్డి, కడియం శ్రీహరి కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్ కాంగ్రెస్ జిల్లా అధ్య క్షురాలు ఎర్రబెల్లి స్వర్ణలతో జాతీయ, రాష్ట్ర , ప్రజాప్రతినిధులు హాజరైన్నారు. ముందుగా అంబేద్కర్ జయంతి సందర్భం గా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ దరిమిలా కొండా వర్గాన్ని చిన్న చూపు చూస్తున్నారని పేర్కొంటు గజ్జి విష్ణు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నేతలు జై కొండా ....జైజై కొండా.... టైగర్ కొండా అంటూ నినాదాలు చేస్తూ వేదిక మీదికి రావడానికి ప్రయ త్నించారు. వేదిక మీద ఉన్న నేతలు వారిని సముదాయించడానికి ప్రయ త్నం చేశారు. ఇది వేదిక కాదని ఏమైన సమస్యలు ఉంటే తరువాత వచ్చి కలవాలని చెప్పిన వారు ససేమిరా అంటూ కొండా కు అనుకూలంగా చేసిన నినాదాలతో సమావేశం దద్దరిల్లింది. వేదిక మీదికి వస్తున్న వారిని రేవూరి వర్గీయులు అడ్డుకున్నారు. ఒక్కసారిగా పరస్పరం తోపులాట , వాగ్వివాదం చోటు చేసుకుంది. ఆత్మకూర్ వ్య వసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గజ్జి విష్ణు ను పార్టీ సమావేశాలకు పిలవడం లేదంటూ పేర్కొంటు జై కొండా ....జై జై కొండా అంటూ నినాదాలతో వీరంగం చేశారు. ఇరువర్గాల మధ్య తోపులాటు మధ్య పోలీసులు రంగ ప్రవేశం చేసి నినాదాలు చేస్తున్న





వారిని అదుపులోకి తీసుకొని సమావేశం నుండి స్టేషన్ కు తరలించారు.

### గజ్జి విష్ణును సస్పెండ్ చేస్తున్నా: నాయిని రాజేంద్ రెడ్డి

సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే , హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్ నినాదాలు చేస్తున్న వారిని సముదాయించారు. అయిన వారు అవేమి పట్టించుకోకుండా నినాదాలు చేస్తు సభ వేదిక మీదికి వస్తుండడంతో ఇంత మంచి వాతావరణంలో ఇలా చేయడం కరెక్ట్ కాదని చెప్పారు. అయిన వారు జై కొండా అంటూ నినాదాలు చేస్తుండడంతో నాయిని రాజేందర్ రెడ్డి సమావేశం నుండి గజ్జి విష్ణు ను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.

### ప్రధాని రహదారిపై రాస్తా రోకో ....

గజ్జి విష్ణు అరెస్టను ఖండిసూ ప్రధాన రహదారి పై రాస్తారోకో నిర్వహించారు. నినాదాలు చేస్తూ రాస్తారోకో కొనసాగించారు. పోలీస్ జూలం నశించాలి....జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు. పోలీసులు వచ్చి రాస్తారోకో చేస్తున్న వారిని అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించారు.

# అంబేద్కర్ ఆశయాలు.. అందరికీ ఆదర్శనీయం



### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పూలమాలలు వేసి నివాళులు

### జిల్లాలో ఘనంగా 133వ అంబేద్కర్ జయంతి వేడుకలు

ములుగు, సూర్యప్రతినిధి ఫిబ్రవరి 14 (మేజర్ న్యూస్): డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలు అందరికీ ఆదర్శనీయమని, అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని భావితరాలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఆదివారం కలెక్టరేట్ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్. మహేందర్ జి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు అవసరాలను ముందే ఊహించి వాటి పరిష్కారం మార్గాలను రాజ్యాంగంలో పొందుపరిచిన దార్శనికుడని, అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శమని అన్నారు. అన్ని వర్గాల ప్రజల కోసం అనేక సంస్కరణలు చేశారని, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేశారని, అంబేద్కర్ ఆశయలా కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. అనంతరం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ దగ్గర ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహం వద్ద షెడ్యూల్



కులాల శాఖ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల అధికారి తుల రవి, కలేక్టరేట్ కార్యాలయ పరిపాలన అధికారి అల్లం రాజ్ కుమార్, ఇతర అధికారులు, ప్రజా సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



మహబూబాబాద్,టౌన్,ఏప్రిల్ 14, మేజర్ న్యూస (సూర్య): డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ 133 వ జయంతి సందర్భంగా ఆదివారం మహబూబాబాద్ పట్టణంలోని జిల్లా కోర్టు ఆవరణలో ఉన్న డా.బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్, అదనపు ఎస్పీ చెన్నయ్య, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి బాలరాజు, మునిసిపల్ కమిషనర్ రవీందర్, మహబూబాబాద్ ఎం.ఆర్.ఓ భగవాన్ రెడ్డి, హార్టికల్చర్ అధికారి మరియన్న, గ్రౌండ్ వాటర్ అధికారి సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక శాఖ జెండాను ఆవిష్కరించిన అగ్నిమాపక కేంద్రాధికారి



ములుగు, సూర్య ప్రతినిధి ఏప్రిల్ 14 (మేజర్ న్యూస్): అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా ఆదివారం అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక కేంద్రాధికారి ఎం.డి అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో కేంద్రంలో అగ్నిమాపక శాఖ జెండాను ఆవిష్కరించారు. అగ్ని ప్రమాదంలో మరణించిన సిబ్బంది ఆత్మ శాంతించాలని కోరుతూ ఈ సందర్భంగా అగ్నిమాపక సిబ్బంది మౌనం పాటించి మృతులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ వారోత్సవాల్లో భాగంగా అగ్నిమాపక కేంద్రంలో సిబ్బంది ఉపయోగించే పరికరాలను స్టాల్ గా ఏర్పరిచి వాటి గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిబ్బంది నగేష్, రమేష్, భార్గవ్, సురేందర్, ధన్ సింగ్ పాల్గొన్నారు.



## దళితులు అన్ని రంగాలలో రాణించినప్పుడే అంబేద్కర్ ఆశయ సాధన



గోవిందరావుపేట, ఏప్రిల్ 14 (మేజర్ న్యూస్ సూర్య): దళితులు అని రంగాలలో రాణించినప్పుడే అంబేద్కర్ ఆశయ సాధన అవుతుందని చల్వాయి ఎంపిటిసి గుండుబోయిన నాగలక్ష్మి అనిల్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నేత గణపాక సుధాకర్ లు అన్నారు. గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో బీమ్ రాం అంబేద్కర్ యూత్ అధ్యక్షులు తోడేటి అశోక్ అధ్యక్షతన నిర్వహించిన అంబేద్కర్ జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చల్వాయి ఎంపిటిసి గుండెబోయిన నాగలక్ష్మి అనిల్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గనపాక సుధాకర్ హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతు రాజ్యాంగ శిల్పి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. దళితులు అన్నిరంగాలలో రానించాలని ఈ ప్రపంచంలో విద్య చాలా విలువైనది విద్యకు ముఖ్య పాత్ర ఇవ్వాలని అన్నారు. అదేవిదంగా అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని, యువత దేశానికి పట్టుకొమ్మ అని యువత అన్ని రంగాలలో రానించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి, అనీల్ యాదవ్, ఉపాధ్యక్షుడు గుజ్జ ప్రేమ్, కార్యదర్శి జక్కి వికాస్ రాజ్, కోశాధికారి కుమ్మరి రామ్, తరుణ్ మహారాజ్, సీనియర్ సలహాదారులు చిలుకబత్తిని లూకాస్, జక్కీ ప్రభాకర్, చిలుకబత్తిని చిన్న అప్పారావు, చింతమల్ల రమేష్, ఎర్రమల్ల శ్యామ్, దమ్మల్ల ఎషోబ్ చిలుకబత్తిని అశోక్, బత్తుల కృష్ణ, యూత్ నాయకులు పాల్గొన్నారు



## నిబంధనలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు

### ఎస్ ఐ ఆర్ అశోక్

వెంకటాపురం నూగూరు ఏప్రిల్14 మేజర్ న్యూస్ సూర్య ఎన్నికల కోడ్ నిబంధనలు ఎవరైనా ఉల్లంగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వెంకటాపురం ఎస్ఐ ఆర్అశోక్ తెలిపారు. ఎంపీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉంది. వెంకటాపురం మండల పరిధిలో అంకన్నగూడెంగ్రామ శివారులో ఎస్త్స ఆర్అశోక్ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఆదివారం వాహనాలను క్షుణంగా తనిఖీ చేశారు. ఎన్నికల కోడ్ నిబంధనలను ఉల్లంఘించి ఎవరైనా అక్రమంగా మద్యం, డబ్బు రవాణా చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని వాహనదారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ పోలీసులు సివిల్ పోలీసులు ఉన్నారు.




# తొర్రూర్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు

### స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

తొర్రూర్ ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ (సూర్య) : భారత రాజ్యాంగ నిర్మాత ఆర్థిక న్యాయ రాజనీతిజ్ఞుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను తొరూర్ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాయపర్తి మండలం మైలారం గ్రామం మరియు రాయపర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి వేడుకలో పాల్గొని వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు బలం





ఇచ్చిన నాయకుడు, పసిపాప లాంటి దేశానికి నడక నేర్పిన దార్శనికుడు , ప్రజలందరూ ఒక్కటే అని నమ్మే సమాజ హితుడు, మన అంబేద్కర్ అని కొనియాడారు . ఆర్థికవేత్త న్యాయవేత్త రాజనీతజ్ఞుడు,, అంటరానితనం, వివక్షలపై, అలుపెరగని పోరాటం చేసిన మహనీయులు భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ ..అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని ఆశయ సాధనకై పునరంకిత మవు తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు వివిధ మండలాల పార్టీ నాయకులు అనుబంధ సంఘ నాయకులు మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెవైఎం మండల అధ్యక్షులుగా కొనకటి నవీన్ రెడ్డి



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): బిజెవైఎం మండల అధ్యక్షులుగా కొనకటి నవీన్ రెడ్డిని నియ మించినట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికు మార్, బిజెవైఎం జిల్లా అధ్యక్షులు భరత్ వీర్ లు ఆదివారం తెలిపారు. మండలంలోని ఖాదర్ పేట గ్రామానికి చెందిన కొనకటి నవీన్ రెడ్డిని బిజెవైఎం మండల అధ్యక్షులుగా నియమిస్తున్నట్లు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బిజెవైఎం మండల అధ్యక్షులుగా నియమించినందుకు బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, బిజెవైఎం జిల్లా అధ్యక్షులు భరత్ వీర్, నర్సంపేట నియోజకవర్గ నాయకులు, చేరికల కమిటి ఇంచార్జి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ బిజెపి నాయకులు, యువ మోర్చా నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



వర్ధన్నపేట.ఏప్రిల్14 (మేజర్ న్యూస్ సూర్య); తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో వర్ధన్నపేట కేంద్రంలో అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఈరెల్లి శ్రీనివాస్ అంబేద్కర్ సంఘం జిల్లా కార్యదర్శులు తాటికాయల వివేకానంద మందా రవీందర్ జిల్లా నాయకులు చింత మురళి ఏకాంతం మందా అమరేందర్ మరుపట్ల వేణు మారపల్లి వంశీ ఎస్ కె భాష తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ ఉచిత శిక్షణ



### క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి

ములుగు, సూర్య ప్రతినిధి ఏప్రిల్ 14 (మేజర్ న్యూస్) : ములుగు జిల్లా కేంద్రంలో క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమ్మర్ క్రికెట్ ఉచిత శిక్షణ నిర్వహించినట్లు క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు దనసరి సూర్య, జై హనుమాన్ క్రికెట్ క్లబ్ కార్యదర్శి, హెచ్ సీఏ సభ్యులు లక్ష్మణ్ బాబు తెలిపారు. హైదారాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్ సీఏ) అధ్యక్షులు జగన్మోహన్ రావు సహకారంతో వేసవి కాలంలో ఈనెల 20వ తేదీ నుండి సమ్మర్ ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆదివారం అసోసియేషన్ అధ్యక్షులు తెలిపారు. ఇటీవలీ కాలంలో ములుగు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఏర్పాటు చేసి నిర్విరామంగా క్రీడాకారులకు క్రీడా పోటీలను అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ మేరకు గ్రామీణ ప్రాంత క్రిడాకారులకు క్రీడా ప్రతిభాను పెంపోందిచేందుకు గాను జిల్లాలలో క్రికెట్ క్రిడాకారులకు అండర్ 16, అండర్ 19, అండర్ 23, పురుష, మహిళ క్రీడాకారులకు క్రికెట్ కోచ్ పైడిమల్ల సందీష్ నేత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు.

వెనుక బడిన క్రిడాకారులకు ఉజ్వల భవిష్యత్తుకు దోహదపడే విధంగా అసోసియేషన్ అన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. జిల్లాలోని క్రీడాకారులు అందివచ్చిన సదవకాశాన్ని ఉపయోగించుకొని, వేసవిలో ఉచిత క్రికెట్ కోచింగ్ పై ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఈనెల 18వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ https://www.hycricket. org/data&2024&25/ summer& camp&apr&2024/sc&regn&inactive.html చేసుకోవా లని అధ్యక్షులు ధనసరి సూర్య తెలిపారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను గుర్తించి ప్రత్యేకమైన శిక్షణ అందించి జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఉచిత క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు.

## లింగాపురంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని లింగాపురం గ్రామంలో ఆదివారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన అందించిన సేవలను కొనియాడారు. తదనంతరం అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఓరుగంటి రమేష్, మండల కన్వీనర్ నమిండ్ల స్వామి, మాజీ సర్పంచ్ మాందాటి కుమారస్వామి, ఎస్ఎంసి చైర్మన్ నమిండ్ల సురేష్, గేమ్ సెక్రటరీ



పరశురాములు, తాళ్లపల్లి రఘు, తప్పెట రాజు, యాకయ్య, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బొడ్రాయి ప్రతిష్టాపన ద్వితీయ వార్షికోత్సవం

## పూజలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్

గోవిందరావుపేట, ఏప్రిల్ 14 (మేజర్ న్యూస్ సూర్య) : మండలంలోని చల్వాయి గ్రామంలో ఆదివారం శ్రీదేవి భూదేవి సహిత బొడ్రాయి ద్వితీయ వార్షికోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. బొడ్రాయి నిర్వహణ కమిటీ అధ్యక్షులు వాసం స్వామి, సభ్యులు బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆదివారం ఉదయం వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య గ్రామస్తులు పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన మహిళలు నీళ్లతో బొడ్రాయికి అభిషేకాలు నిర్వహించారు. శ్రీదేవి - భూదేవి సహిత బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ వార్షికోత్సవంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, ఐఎన్ టి యుసి జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిటిసి గుండెబోయిన నాగలక్ష్మి -అనిల్ యాదవ్, దేవరపల్లి మల్లారెడ్డి, పోషాల రాజు, మాజీ సర్పంచ్ మేకల సుదర్శన్, రవితేజ, వల్లభనేని శ్రీనివాసరావు, వాసం స్వామి, గోపగాని రాజు, జక్కి ప్రభాకర్, తదితర నాయకులు పాల్గొన్నారు.








## దివిటిపెల్లి గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



వర్ధన్నపేట.ఏప్రిల్14(మేజర్ న్యూస్ సూర్య); వర్ధన్నపేట మండలంలోని దివిటి పెల్లి గ్రామములో డాక్టర్ :బిఆర్ అంబేద్కర్ 133వ,జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధికార ప్రతినిధి కందిక ఎల్లాస్వామి ఆధ్వర్యములో ఘనంగా నిర్వహించారు ఈ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య పాల్గొన్నారు ఆనంతరం ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి, సంఘసంస్కర్త అంటరాని తనం కులనిర్మూలన కోసం ఎంతో కృషి చేసిన స్వతంత్ర భారత దేశ మొట్ట మొదటి కేంద్ర న్యాయ శాఖ మంత్రి అంబేద్కర్.ఎస్సీ, ఎస్టీ ,బీసీ మైనార్టీ లకు స్వేచ్ఛ సమానత్వం స్వాతంత్ర్యం,ప్రసాదించి చీకటి వెలుగులు నింపిన ఒకే ఒక్కడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్.అని కొనియాడారు ఈ కార్యక్రమములో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మల్లె పాక సమ్మయ్య ,ఎస్సీ సెల్ మండల ప్రధానకార్యదర్శి కొండేటి మధుకర్,దివిటిపెల్లి గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు దుబ్బ రమేష్,ఎస్సీ సెల్ నాయకులు కంధిక వెంకట్ నర్స్,కాంధిక యెల్లాస్వామి,జోగు రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వర్ధన్నపేట ఏప్రిల్14(మేజర్ న్యూస్ సూర్య): డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా వర్ధన్నపేట మండల కేంద్రంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి అంబేద్కర్ చేసిన సేవలను స్మరించుకున్నారు అనంతరం ఇల్లంద గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి అంబేద్కర్ జయంతి సందర్భంగా చిన్న పిల్లలకు బుక్స్ మరియు పెన్నులు పంపిణీ చేసిన వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్ రావు వర్ధన్నపేట కాంగ్రెస్ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు, మున్సిపల్ చైర్మన్ అంగోత్ అరుణ, కౌన్సిలర్లు సుధీర్, మహేందర్ మరియు జిల్లా,మండల



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ టౌన్ అధ్యక్షుడు పైసా సురేష్, మండల , గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన మున్సిపల్ కమిషనర్

వర్ధన్నపేట ఏప్రిల్14(మేజర్ న్యూస్ సూర్య): వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఇ. జోనా విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపాలిటీ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## యువత అంబేద్కర్ మార్గంలో నడుచుకోవాలి

### చెన్నారావుపేట ఎస్ఐ గూడ అరుణ్ కుమార్



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): యువత అంబేద్కర్ మార్గంలో నడుకోవాలని ఎస్ఐ గూడ అరుణ్ కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు అంబేద్కర్ విగ్రహం స్థలంలో అంబేద్కర్ 134వ జయంతిని రాజీవ్ నగర్ కాలనీ వాసులు యాదగిరి, మహేందర్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా ఎస్ఐ గూడ అరుణ్ కుమార్ హాజరై అంబేద్కర్ చిత్రప టానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రజలకు కావలసిన అవసరా లను హక్కులను తెలిపిన గొప్ప మహానాయకుడిగా, న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, సామాజిక సంఘకర్తగా ఎంతో మందికి ఆదర్శ ప్రాయుడిగా నిలిచారన్నారు. రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ ఆశయాలను యువత కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ హెల్పింగ్ ట్రస్ట్ మెంబర్ నర్మెట యాదగిరి, బొల్లెపల్లి మహేందర్, ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు బారపాక నవీన్, తీగల అశోక్ కుమార్, కందిక పృద్విరాజ్, ఆకులపెల్లి అజయ్, జంగిలి సతీష్, పందిర్ల రాజేందర్, పసునూరి సామేల్, నర్సింహారాములు, లింగమూర్తి, నర్మెట ప్రజ్వల్, బొల్లెపల్లి శిష్వంత్, కుమార్, తేజ, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయాన్ని సమాధి చేస్తున్న పాలకులు

## అంబేద్కర్ జయంతి సభలో కెవిపిఎస్ నేత జిన్నా లచ్చన్న

మరిపెడ,ఏప్రిల్ 14,మేజర్ న్యూస్(సూర్య):స్వాతంత్ర ఉద్యమంతో సంబంధం లేని బిజెపి నేడు సామాజిక న్యాయాన్ని పౌర హక్కులను సమాధి చేస్తూ ప్రజాస్వామ్యానికే ప్రమాదంగా మారుతూన్నాయని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య అన్నారు.ఆదివారం మండలంలోని అబ్బాయి పాలెం,ఎడ్జెర్ల, సీతారాంపురం,తాళ్ల ఊకల్, వెంకంపాడు,తదితర గ్రామంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో జిన్నా లచ్చయ్య మాట్లాడుతూ కెవిపిఎస్ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఏప్రిల్ 5 నుండి 14 వరకు రాష్ట్రవ్యాప్తంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్,సామాజిక సంస్కరణ కర్త మహాత్మా జ్యోతిరావు పూలే,భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జన జాతర సదస్సులు సెమినార్లు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించామని తెలిపారు. పూలే,అంబేద్కర్ జయంతి స్ఫూర్తి తో కుల వివక్ష వ్యతిరేక ఉద్యమాన్ని, సామాజిక,న్యాయం కోసం పోరాడుతామని తెలిపారు. భారత రాజ్యాంగంను రద్దు చేయడానికి బిజేపి కుట్రలు చేస్తుందని అన్నారు.3000 ఏళ్ల కిందటి మనుస్మృతినీ ప్రాచీన భారత రాజ్యాంగంగా ప్రవేశపెట్టజూస్తుందని అన్నారు.స్వతంత్ర పోరాటంలో ఏమాత్రం సంబంధంలేని జాతీయ జెండాను వ్యతిరేకించి భారత రాజ్యాంగం పనికిరాదని ప్రకటించిన ఆర్ఎస్ఎస్ బిజెపిలు నేటి దేశభక్తి పేరుతో ఫోజు పెడుతున్నాయని విమర్శించారు.దేశంలో 2014 గణాంకాల ప్రకారం 40 వేల 172 దాడుల సంఘటన జరిగితే అవి 2021 నాటికి 50 వేల900 లకు పెరిగాయని అన్నారు.దేశంలో అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్లో బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రంలో దళిత యువతి మనిషా వాల్మీకి గ్యాంగ్ రేపుకు గురైందనిఅన్నారు. బిజెపి పాలనలో మహిళలకు, క్రిస్టియన్లకు,ముస్లింలకు, రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ బీసీ కుల గణన ఎందుకు చేపట్టలేదు అని ప్రశ్నించారు.మహాత్మ జ్యోతిరావు పూలే పోరాట స్ఫూర్తితో మతోన్మాద బీజేపీ నీ ఓడించాలని లౌకిక



ప్రజాస్వామ్య శక్తులను గెలిపించాలని కోరారు.పూలే అంబేద్కర్ స్ఫూర్తితో కులరహిత సమాజం కోసం తన తుది శ్వాస వరకు కృషి చేసిన మహనీయుల స్ఫూర్తితో కేంద్రంలోని మతోన్మాద మనువాద బిజెపి దానికి మద్దతు ఇచ్చే పార్టీలను 2024 ఎన్నికల్లో ఓడించాలని తద్వారా రాజ్యాంగాన్ని రిజర్వేషన్లను బీసీ కులగణనను, ప్రభుత్వ రంగ సంస్థలను,సామాజిక న్యాయాన్ని కాపాడుకోవాలన్నారు. కెవిపిఎస్ మండల అధ్యక్షులు తప్పట్ల విజయ్,పుల్లూరి క్రాంతి, మట్ట మురళి, మల్లెపంగు విజయ్, గోపి రమేష్, గోపి మధుసూదన్, వంగూర్ నవీన్, మహేష్, రామన్న, చింత వెంకటేష్, గంగుల వెంకటేష్, నవీన్, రమాకాంత్, తదితరులు ఉన్నారు

# వేసవిలో తాటి ముంజలతో ఎన్నో ప్రయోజనాలు





వెంకటాపురం నూగూరు ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ సూర్య: వేసవిలో తాటి ముంజలతో ఎన్నో ప్రయోజనాలు తాటి ముంజల్లో విటమిన్స్ ఐరన్, కాల్షియం, జింక్, ఫాస్ఫరస్, పొటాషియం, థయామిన్, రోబో ఫ్లేవిస్, నియాసిస్, బీ కాంప్లెక్స్ వంటివి ఉండి అనారోగ్య సమస్యల నుంచి కాపాడుతాయి. అలాగే తాటి ముంజల్లో ఉండే నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల వడదెబ్బ తగలకుండా శరీరాన్ని చల్లబరుస్తాయి. అంతేకాకుండా డీహైడ్రేషన్కు గురికాకుండా చేస్తాయి. అందుకే తాటి ముంజలతో ఎన్నో ప్రయోజనాలున్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

# వెంకటాపురంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

## అంబేద్కర్ ఆశయాలని కొనసాగించాలని జాడి ఈశ్వర్ నేతకాని పిలుపు



వెంకటాపురం నూగూరుఏప్రిల్ 14 మేజర్ న్యూస్ సూర్య: విలువలతో కూడిన సంస్కరణలతో నూతన భారతాన్ని ఆవిష్కరించేందుకు, ప్రజాస్వామిక నైతికతతో రాజ్యాంగాన్ని నిర్మించిన గొప్ప సంస్కరణవాది డా. బి. ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వెంకటాపురం మండల కేంద్రం లో అంబేద్కర్ సెంటర్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సంఘాల అధ్వర్యంలో పెద్దలు సుందరావు మాస్టర్ అధ్యక్షతన అన్ని సంఘాల నాయకులు, ప్రజలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. వెంకటాపురం మండల కేంద్రం జై భీమ్ అనే నినాదం తో దద్దరిల్లింది. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల నాయకులు, జాడి ఈశ్వర్ నేతకాని, కొడారి దీరన్ , సుందరరావు మాష్టారు, ఉయిక శంకర్, రామచందర్ మాట్లాడుతూ మహనీయుని బోధనలతో ప్రజాస్వామిక భారతదేశాన్ని నిలిపేందుకు ప్రతి ఒక్కరం కంకణబద్ధులం కావాలని, ఆ స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు అంబేద్కర్ ఆశయాలను సాధించాలని, ఎస్సీ ఎస్టీ బీసీ ల రాజ్యాధీకరం వైపు మనం అందరం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ల నాయకులు జాడి ఈశ్వర్ నేతకాని, సుంధరరావు మాస్టర్, కోడారి ధీరన్, , హరికృష్ణ, చల్లూరి యలయ్య, రామచందర్, యసం రమేష్, మోహన్, గందేర్ల



నగేష్, వంకాయల వెంకటేశ్వర్లు, సాధనపల్లి చిట్టి బాబు, వెంకటేశ్వర్లు టీచర్, యాసం సమ్మరావు, వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్, ఉయిక శంకర్, చిట్టెం టాకయ్య , రవి, ఆదినారాయణ, పలువురు అంబేద్కర్ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

### అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

### టేకుమట్ల ఎస్ఐ గోగికారి ప్రసాద్

టేకుమట్ల ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ సూర్య : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత,బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలు ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని, అంబేద్కర్ ఏ ఒక్కరి వ్యక్తి కాదని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అణగారిన వర్గాల ప్రజల అందరివాడని, ప్రపంచ దేశాలు గర్వించదగ్గ మహా మేధావి అని టేకుమట్ల ఎస్ఐ గోగికారి ప్రసాద్ అన్నారు. ఆదివారం టేకుమట్ల మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు అరకొండ రాజయ్య, గర్మిళ్లపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు దాసారపు వెంకటేష్ ఆధ్వర్యంలో, దుబ్యాల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు సంగి రవివర్మ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి కార్యక్రమానికి టేకుమట్ల ఎస్ ఐ గట్ల సుధాకర్ ముఖ్యఅతిథిగా హాజరై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలు,ఆశయాలు మహోన్నతమైనవి అని, అంబేద్కర్ ఆశయాల ను స్ఫూర్తిగా తీసుకొని యువత ఉన్నత చదువులు అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆయన అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన మేధస్సునంత ఉపయోగించి రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందని, రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా నేటి రిజర్వేషన్లు అమలు అవుతున్నాయి అని, ఆనాటి కుల వ్యవస్థ అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేసి కులరక్కసిని రూపుమాపడం కోసం అహర్నిశలు శ్రమించి ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన మహోన్నతమైన వ్యక్తి అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలను టేకుమట్ల ఎస్ఐ గోగి కారి ప్రసాద్ కొనియాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లాంటి వ్యక్తి ఈ దేశంలో లేకుంటే అనగారిన వర్గాలకు విద్యా, ఉపాధి,రాజకీయం లాంటివి దక్కేవి కాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్,ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఉమ్మడి చిట్యాల మండల మాజీ ప్రధాన కార్యదర్శి ముత్యాల మొగిలి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు సంగి రవి,అధ్యక్షులు బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు సంగి రవి, అంబేద్కర్ యువజన సంఘం మండల గౌరవ అధ్యక్షులు నేరెళ్ల రామకృష్ణ గౌడ్, ఎమ్మార్పీస్ మండల ఇన్చార్జి రేణి కుంట్ల సంపత్ మాదిగ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు మారేపల్లి కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, టీజేఎస్ మండల అధ్యక్షులు అంబాల రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నూనేటి రమేష్,ఎమ్మార్పీఎస్ మండల నాయకులు రామ్ రామ్ చందర్ మాదిగ, గర్మిళ్లపల్లి ఎంపీటీసీ ఏనుగు తిరుమలా లచ్చిరెడ్డి , రామాలయ కమిటీ చైర్మన్ సలిగంటి సంపత్ కుమార్, పిఎసిఎస్ డైరెక్టర్ దొడ్ల కోటి, గరిమిల్లపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు భీంపల్లి సంధ్య రామస్వామి, మానుపాటి సదయ్య, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తోట గట్టయ్య, వంగ నరేష్, ఎలవేని రాజేందర్ ,కొయ్యల చిరంజీవి, బొల్లు సరోత్తం రెడ్డి,టేకుమట్ల మాజీ ఉపసర్పంచ్ నిమ్మల స్వామి, ఆయా గ్రామాల అంబేద్కర్ యువజన సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు రాజేందర్

భూపాలపల్లి టౌన్ ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ సూర్య: హైదరాబాదులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆయన నివాసంలో భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్ మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సందర్భం గా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అంబేద్కర్ జీవితం అందరికీ...ఆదర్శం

### దళితరత్న బోడ ఎల్లయ్య



గూడూరు, సూర్యప్రతినిధి ఫిబ్రవరి 14 (మేజర్ న్యూస్): డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్క జీవితం అందరికీ ఆదర్శనీయమని, అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని భావితరాలు పాటించాలని దళిత రత్న బోడ ఎల్లయ్య అన్నారు. ఆదివారం మండలంలోని రహదారి సెంటర్లో భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. లలితరత్నం బోడ ఎల్లయ్య చీదురు వెంకన్న బెజ్జం రమేష్ లు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తు అవస రాలను ముందే ఊహించి వాటి పరిష్కారం మార్గాలను రాజ్యాం గంలో పొందుపరిచిన దార్శనికుడని, అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శమని అన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ దగ్గర ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహం వద్ద షెడ్యూల్ కులాల శాఖ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎదునూరి వెంకన్న నూకల సురేందర్ భూక్య సురేష్ ఎండి రహీం స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మహానంది జాతీయ అవార్డు అందుకున్న అర్చకులు శివకృష్ణ చార్యులు

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని కోనాపురం గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ అర్చకులు కసివొజుల శివకృష్ణ చార్యులు తెలుగు వెలుగు ఉగాది మహానంది జాతీయ అవార్డును అందుకున్నారు. ఆదివారం హైదరాబాద్ లోని త్యాగరాయ గానసభ తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తెలుగు వెలుగు ఉగాది సాహితీ సాంస్కృతిక ఉత్సవాలు-2024ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఉగాది మహానంది జాతీయ అవార్డును అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలుగు వెలుగు ఉగాది మహానంది జాతీయ అవార్డు పొందడం చాలా సంతోషమని, అవార్డు రావడానికి



సహకరించిన సంస్థలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రపంచ జ్ఞాని బిఆర్ అంబేద్కర్



**అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ ముందుడాలి**

**అంగరంగ వైభవంగా 133 వ జయంతి వేడుకలు**

**అశోక్ నగర్ లో అంబేద్కర్ విగ్రహ శంకుస్థాపన**

**ముఖ్య అతిథి గా గాదరి ఉప్పలయ్య ప్రధాన ఉపాధ్యాయలు**

ఖానాపూర్ ఏప్రిల్ 14, సూర్య న్యూస్: ఖానాపూర్ మండలంలోని అశోక్ నగర్ గ్రామాలలో 133 వ బీమ్ రామ్ అంబేద్కర్ జయంతి వేడుకలు అంగరంగ వైభవం జరిగాయి. ఈ సమావేశం కు ముఖ్య అతిథిగా వచ్చిన గాదారి ఉప్పలయ్య ప్రధాన ఉపాధ్యాయలు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన అశోక్ నగర్ కు చెందిన టీచర్, వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఎస్సీలకు మాత్రమే అంబేద్కర్డు కాదు అందరికి అంబేద్కర్డే అంటరాని తనని అరికట్టిన మహానుబహులు,18సంవత్సరం నిండిన ప్రతి ఒక్కరికిఓటు హక్కు కల్పించిన మహానుభావులు బి.ఆర్.అంబేద్కర్ మాత్రమే ఎస్సి లకు ఈరోజు సమూచిత స్థానం ఉంది అంటే బి ఆర్ అంబేద్కర్ రే అశోక్ నగర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహ శంకుస్థాపన చేయడం చాలా సంతోషం అని అన్నారు. అలాగే గ్రామంలో వివిధ కులం సంఘాలు, వివిధ పార్టీ నాయకులు ఈ జయంతి కార్యక్రమంనికి హాజరుఐ అందరూ సహకరిస్తూ విగ్రన్ని త్వరలో పెట్టడానికి ముగ్గు పోయడం జరిగింది అని, దీనికి ప్రతి ఒక్కరు సహకరించగలరు, అంబేద్కర్ విగ్రహం ఉండడం అశోక్ నగర్ లో చాల



సంతోషం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు అశోక్ నగర్ గాదెపాక బాబు నీరుడు ఉప్పలయ్య గోవిందు రవి, జాడీ కృష్ణ ప్రసాద్, జాడి అచ్యుత్, గాదరి మల్లయ్య, గోవిందు రాంబాబు, జనగాం రమేష్, పరీశాల సురేష్,గోవిందు రాంబాబు, జనగాం ప్రవీణ్, జాడి ప్రభాకర్ టీచర్, గుగ్గిళ్ళ సమ్మయ్య, కందిక యాకయ్య,సంతోష్, జాడి అరుణ్, యాదగిరి, లక్ష్మణ్, బేతం నర్సయ్య, అరుణ్,మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు



## అంబేద్కర్ విగ్రహా ఏర్పాటును వ్యతిరేకించిన కడియం

### బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మాచర్ల గణేష్

స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్14,మేజర్ న్యూస్ (సూర్య): డా.బీఆర్అంబేద్కర్ రాజ్యాంగంద్వారా కల్పించిన రిజర్వేషన్ ద్వారా రాజ్యాంగ ఫలాలను అనుభవించిన గతంలో టీడీపీ హయాంలో మంత్రిగా పనిచేసిన ప్రస్తుత ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆనాడు నియోజకవర్గ పరిధిలో అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటును వ్యతిరేకించారని బీ ఆర్ఎస్ పార్టీ స్టేషన్ ఘనపూర్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ విమర్శించారు.డా.బీఆర్ అంబేద్కర్ 133 వ జయంతి పురస్కరించుకుని మాచర్ల గణేష్ ఆధ్వర్యంలో ఆదివారం డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహనికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తన 35 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏ ఒక్కరోజు కూడా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించలేదని అన్నారు. పార్టీల ఫిరాయింపులను సహించనని చెప్పిన ఆయన తన కూతురు రాజకీయ భవిష్యత్తు కొరకు కాంగ్రెస్ పార్టీలో చేరి ఇవ్వాళ దళితుల ఓట్లకోసం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించడం శోచనీయమన్నారు.మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య నేతృత్వంలో ప్రతి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటు జరిగిందని పేర్కొన్నారు.బి ఆర్ ఎస్ పార్టీ వెంటే ఉంటూ రానున్న ఎంపీ ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని గెలిపించుకుంటామనితెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కుడా డైరెక్టర్ ఆకుల కుమార్,మాజీ సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్, జిల్లా నాయకులు అక్కినపల్లి బాలరాజు,మహేందర్ రెడ్డి, కనకం గణేష్, మాజీ మార్కెట్ వైస్ ఛైర్మెన్ చల్లా చందర్ రెడ్డి,గోవిందు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## 17 ఏప్రిల్ బుధవారం తొర్రూర్‌లో సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం




తొర్రూర్ ఏప్రిల్ 14 మేజర్ న్యూస్ (సూర్య) : తొర్రూరు కృష్ణ మందిరంలో స్వస్తిశ్రీ చంద్రమాన క్రోధి నామ సంవత్సర చైత్ర శుద్ధ నవమి.17 ఏప్రిల్ బుధవారం ఉదయం 6:30 కు వరుడు శ్రీ రామచంద్ర మూర్తి కి వధువు సీతాదేవికి ప్రాతకాల పూజ ఎదుర్కోలు జరుగును. ఉదయం 11 గంటల 21 నిమిషములకు అభిజిత్ లగ్నమున శ్రీ సీతారామచంద్ర స్వాములకు కళ్యాణ మహోత్సవం జరుగును.. ఇట్టి కల్యాణ మహోత్సవానికి పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే .మామిడాల. యశస్విని రెడ్డి ,పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాన్ల. ఝాన్సీ రాజేందర్ రెడ్డి, విచ్చేయుచున్నారు. ఇట్టి కార్యక్రమం ను తొర్రూర్ పట్టణ 16వ వార్డ్ కౌన్సిలర్ బిజ్జాల మాధవి అనిల్ కుమార్ వాసవి క్లబ్ అధ్యక్షులు తొర్రూర్ మండల ఆర్యవైశ్య సంఘం తొర్రూర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం తొర్రూర్ మురళీకృష్ణ మందిరం సుందర సత్సంగ్ సభ్యులు ఆధ్వర్యంలో జరిగే కళ్యాణ మహోత్సవాన్ని పట్టణ పుర ప్రముఖులు రాజకీయ నాయకులు వివిధ ప్రభుత్వ ఉద్యోగులు ప్రజా ప్రతినిధులు అందరూ పాల్గొని స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించగలరని కళ్యాణ మహోత్సవంలో పాల్గొన దలచిన దంపతులు కమిటీని సంప్రదించి తమ పేర్లను రాయించుకోగలరు. పట్టణ ప్రజలు స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొనగలరు.

# రాజ్యాంగాన్ని కాపాడుకుందాం



### ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్ 14,మేజర్ న్యూస్(సూర్య): భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళితుల ఆశాజ్యోతి సామజిక అసమానతలపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప మహాను భావుడు అంబేద్కర్ అని కొనియాడారు. భారత రాజ్యాంగాన్ని రచించి ఓటు హక్కు ద్వార మనందరి తలరాతను మార్చిన మహనీయుడన్నారు. జీవితంలో ఎన్ని కష్టాలు ఎదురైనా అధైర్య పడకుండా అవకాశాలను అందిపుచుకోవాలని అన్నారు. విద్యార్థి దశ నుండే స్వేచ, సమానత్వం, సోదర భావాన్ని కలిగి ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరు అంబేద్కర్ గారెని స్పూర్తిగా తీసుకొని అయన అడుగు జాడల్లో ముందుకు వెళ్ళాలని తెలిపారు. దేశ ప్రజాస్వామ్య ప్రమాదంలో ఉందని పాలకులు తమ గుప్పిట్లో పెట్టుకుని, రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు తీసివేయుటకు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ పార్టీ కులవ్యవస్థను ప్రోత్సహిస్తు మత విద్వేషాలు రెచ్చగొడుతుందని ఆరోపించారు.పేదవర్గాలను అణచివేసే ప్రయత్నం చేస్తుందని ఎస్సీ,ఎస్టీ,మైనారిటీలపై దాడులు జరుపుతుందని విమర్శించారు. రాజ్యాంగాన్ని కాపాడక పోతే మన బ్రతుకులు ప్రమాదంలో పడతాయనితెలిపారు.కుల,మత విద్వేషాలు రెచ్చగొట్టే బిజెపి కుట్రలు తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు.రాష్ట్ర, దేశ ప్రజలకు ప్రమాదం పొంచి ఉందని వారిని కాపాడుకోవాలని ప్రేమను పంచె ప్రయత్నాలు జరగాలన్నారు.నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని తనను ఆశీర్వదించాలని కోరారు. మనవద్దకు ఎలాంటి కుల,మత విద్వేషాలు రాకుండా అంబేద్కర్ బాటలో పయనిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న,సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి,పీఏసీఎస్ ఛైర్మెన్ దుడిపాల నరేందర్ రెడ్డి, ఎంపీటీసీ గన్ను నర్సింహులు,మునిగెల రాజు,గుర్రం రాజు, రైతు కోఆర్డినేటర్ రాపోలు మధుసూధన్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ ఇంచార్జ్ నాగరబోయిన శ్రీరాములు,మాజీ మార్కెట్ ఛైర్మెన్ గుజ్జరి రాజు, జిల్లా నాయకులు తోట వెంకన్న,బంగ్లా శ్రీను,మార్క శ్రీనివాస్, ఒగ్గు రాజు,కలకోల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం



### కాంగ్రెస్ పార్టీలోకీ భారీగా చేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఝాన్సీ రెడ్డి

దేవరుప్పుల (మేజర్ న్యూస్ సూర్య):కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు.దేవరుప్పుల మండల కేంద్రంలోని అక్షర గార్డెన్ లో దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు భారీగా కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు దూసుకెళ్తుందని ఆరు గ్యారెంటీల ను అమలు చేయడం జరిగిందని అన్నారు.బడుగు బలహీన అట్టడుగు వర్గాల ప్రజల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి భారీ మెజార్టీ ఇవ్వాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.పార్టీలో చేరిన వారిలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మొలుగురి రమేష్ ధర్మగడ్డ సర్పంచ్ గుగులోత్ సునీత ఆంజనేయులు బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు వార్డు మెంబర్లు పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

### అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన ఝాన్సీ రెడ్డి

రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన సందర్భంగా మండలంలోని కామారెడ్డి గూడెం స్టేజి వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఝాన్సీ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు.అంబేద్కర్ దళితుల వాడు కాదని అందరివాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు ఉప్పుల సురేష్ బాబు ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నాగరాజు బిసి సెల్ అధ్యక్షుడు గణేష్ మాజీ సర్పంచులు రమేష్ నరసింహ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.